దారితప్పి తెలంగాణకు రాహుల్‌గాంధీ

- 'ఎన్నికల గాంధీకి స్వాగతం' అంటూ కవిత ఎద్దేవా
- 16 నెలల కాంగ్రెస్ పాలనపై మండిపాటు
- రాహుల్ మౌనంపై ప్రశ్నల శరపరంపర

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ) : ఎర్రబుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి తెలంగాణలో మానవ హక్కులను మంటగలుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనిపించలేదా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి దమనకాండను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే మౌనంగా ఎందుకు ఉన్నారని, ఇది దేనికి సంకేతమని నిలదీశారు. రాహుల్ దారితప్పి తెలంగాణకు వచ్చారని, 'ఎన్నికల గాంధీకి స్వాగతం' అంటూ 'ఎక్స్' వేదికగా ఆహ్వానం పలికారు. మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను రాహుల్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు తన 16 నెలల పాలనలో ప్రజలను రాచి రంపాన పెట్టిందని మండిపడ్డారు. హైడ్రా, మూసి పేరుతో ప్రజలపైకి బుల్డోజర్లు పంపిందని నిప్పులు చెరిగారు. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని ధ్వజమెత్తారు. బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవహక్కుల కమిషన్ నిర్ధారించిన విషయాన్ని ఈ సందర్భంగా కవిత గుర్తు చేశారు. కరెంటు పోయిందని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేసి, వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

అధికారమిస్తే.. అణచివేత బహుమతి

పచ్చని అడవిని సర్వనాశనం చేస్తుంటే నిరసనకు దిగిన హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసులు లాఠీల మోత మోగించి, అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేశారని కవిత నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజలు సోనియా, ప్రియాంక, రాహుల్‌గాంధీని నమ్మి కాంగ్రెస్‌కు అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రానికి మించి నిర్బంధాన్ని, అణచివేతను తిరిగి బహుమతిగా ఇచ్చారని ధ్వజమెత్తారు. బీహార్‌లో గ్రూప్-1 బాధితుల గోడు వినాలని బాధితుల పక్షాన గళమెత్తిన రాహుల్ తెలంగాణలోని గ్రూప్-1 బాధిత అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. రాహుల్, సోనియా ఇచ్చిన ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీని సగానికే పరిమితం చేశారని, రైతుబంధు పథకానికి తూట్లు పొడిచారని విమర్శించారు. కల్యాణలక్ష్మితోపాటు ఇచ్చే తులం బంగారం ఏమైందని, మహిళలకు రూ. 2,500 ఎంత వరకు వచ్చిందని, ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడిస్తారని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

సంస్కృతాన్ని ప్రవేశపెట్టడమంటే..తెలుగును హత్య చేయడమే !

- ఇంటర్‌బోర్డుపై ప్రొఫెసర్ల ఫైర్
- నిర్ణయాన్ని సమీక్షించాలని సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ) : సర్కారు కాలేజీల్లో రెండోభాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టడమంటే తెలంగాణలో తెలుగును హత్యచేయడమేనని పలువురు ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై ఇంటర్‌బోర్డు సమీక్షించాలని ఉస్మానియా తెలుగు శాఖ ఆచార్యులు సాగి కమలాకరశర్మ, ప్రొఫెసర్ కాశీం, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ భాష నిర్ణయం బోర్డు స్వతంత్రంగా తీసుకున్నదా..? ప్రభుత్వ పాలసీయా? అన్నది స్పష్టంచేయాలని డిమాండ్‌చేశారు. నిర్ణయం తీసుకునే ముందు కమిటీ వేశారా..? కమిటీలో సభ్యులెవరు..? ఎవరిని సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. ఒకటి నుంచి పీజీ వరకు తెలుగు తీసుకున్నవారి భవిష్యత్ అంధకారమవుతుందని వాపోయారు. స్థాయిని బట్టి కఠిన స్థాయిలో పాఠ్యప్రణాళికలున్నాయని పేర్కొన్నారు. తెలుగు అధికంగా చదువుకునే మన ప్రాంతంలో తెలుగులో మనమే శిక్షణ ఇవ్వకపోతే ఇతర ప్రాంతాల్లో అవకాశాలు అసలే ఉండవని వాపోయారు. కాలేజీల్లో సంస్కృతాన్ని ప్రవేశపెట్టడం వల్ల ప్రయోజనమేంటో ఆలోచించాలని సూచించారు. ప్రైవేట్ కాలేజీల విద్యార్థుల మార్కుల కోసమే సంస్కృతం ప్రవేశపెడుతున్నారని మండిపడ్డారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు లేని సంస్కృతాన్ని ఇంటర్‌లో ప్రవేశపెట్టడంతో విద్యార్థులు అటు సంస్కృతం, ఇటు తెలుగు రానివారుగా మిగిలిపోతారని వాపోయారు. ఉన్నతస్థాయి కమిటీ వేసి సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగును తప్పనిసరి చేసి అన్ని ప్రాంతాల్లో తెలుగును చదివించాల్సిన అవసరమున్నదని హితవుపలికారు.

అందాల పోటీలకు విద్యార్థులను ఆహ్వానిస్తాం: పొన్నం

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న ప్రపంచ అందాల పోటీల ప్రారంభోత్సవానికి గురుకుల విద్యార్థులకు ఆహ్వానం అందిస్తామని బీసీ సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందాల పోటీల్లో 150 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యార్థులను శనివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ వసతులు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గురుకుల సొసైటీకి పేరు తీసుకురావాలని సూచించారు. మంచి ర్యాంకులు సాధించిన 200 మంది విద్యార్థులకు అవార్డులను అందజేశారు.

ఐఅండ్‌పీఆర్ ఎఫ్ఏసీగా వినయ్‌కృష్ణారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 26(నమస్తే తెలంగాణ): సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅండ్‌పీఆర్) స్పెషల్ కమిషనర్‌గా(ఎఫ్ఏసీ) టీ వినయ్‌కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుత కమిషనర్ ఎస్ హరీశ్ రెండు నెలలపాటు సెలవులపై విదేశాలకు వెళ్తున్నారు. దీంతో వినయ్‌కృష్ణారెడ్డికి తాత్కాలిక బాధ్యతలు అప్పగించింది. రెవెన్యూశాఖ జాయింట్ సెక్రటరీ బాధ్యతలను కూడా అప్పగించింది.

సంస్కృత భాష కోసం ఏకం కావాలి

- సంస్కృత అకాడమీ డైరెక్టర్ డాక్టర్ పెన్నా మధుసూదన్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ) : సంస్కృత భాష కోసం అంతా ఏకం కావాలని సంస్కృత అకాడమీ డైరెక్టర్ డాక్టర్ పెన్నా మధుసూదన్ పిలుపునిచ్చారు. వచ్చే నెలలో తెలంగాణ సంస్కృత శంఖారావాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సంస్కృత భాష గురుశిష్య సంఘం సమావేశాన్ని శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. కొందరు కావాలనే సంస్కృతాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, ఇంగ్లిష్, హిందీ భాషలతో రాని ఇబ్బంది ఒక్క సంస్కృతంతోనే వస్తుందా..? అంటూ ప్రశ్నించారు.








2వ వారం
ODELA 2
దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 5.40PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 5.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.20PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.55PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 5.10PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.55PM
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 4.10PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.25PM
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30PM
ముక్తా సెన్షేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 9.30PM
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.30AM,10.30PM
AS